విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్: పి.వెంకటేశ్వర్లు

విజయ
# సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం|| సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | గురువారం 03-04-2025 | సంపుటి: 11 | సంచిక: 76 | పేజీలు: 8 | వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన వేళ..


### కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 02: కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకు వచ్చింది. ఈ బిల్లును సభలో కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. యూపీఏ హయాంలో ఈ వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఆయన ఆరోపించారు.అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ్ గోగోయ్ మాట్లాడుతూ.. ఈ బిల్లుపై తప్పు దోవ పట్టించే ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు చేస్తున్నారంటూ మండిపడ్డారు. అంతేకాకుండా.. ఈ బిల్లు సవరణలు సమర్పించడానికి ఒక ఏడాది ముందు, 2023లో జరిగిన పార్లమెంటరీ కమిటీ నాలుగు సమావేశాలు జరిగాయని.. వాటిలో దేనిలోనూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ బిల్లును ఎందుకు ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వాన్ని రంజన్ గొగోయ్ సూటిగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పై విధంగా స్పందించారు.అలాగే కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. 1970 నుండి ఢిల్లీలో జరుగుతున్న ఒక కేసులో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులు ఉన్నాయన్నారు. ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది.. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉందని గుర్తు చేశారు. కానీ అప్పుడు యుపిఎ 123 ఆస్తులను డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కేంద్ర మంత్రి రిజిజు పేర్కొన్నారు. అయితే ఈ వక్ఫ్ సవరణ బిల్లు ఈ రోజు లోక్‌సభలో ప్రవేశపెట్టకుంటే.. పార్లమెంట్ భూమి సైతం వక్ఫ్ ఆస్తి అనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం వక్ఫ్ చట్టంలోని పలు క్రూరంగా పరిగణించే అంశాలను తమ ప్రభుత్వం తొలగించిందన్నారు. అంతేకాకుండా.. దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటకలోని పలు దేవాలయాలతోపాటు హర్యానాలోని వివిధ గురుద్వార్‌లను ముస్లిం సమాజం వక్ఫ్ భూమిగా క్లయిమ్ చేసిందని రిజిజు ఈ సందర్భంగా వివరించారు. అయితే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయకూడదంటూ.. ప్రతిపక్షాలకు కేంద్ర మంత్రి రిజిజు చురకలంటించారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి ప్రతిపక్షాలు నడుం బిగించాయని మండిపడ్డారు.ఇక ఈ వక్ఫ్ బోర్డు విషయంతో తాము క్లియర్‌గా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఆ క్రమంలో కేంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్‌లలో ఇద్దరు ముస్లిమేతర వ్యక్తులు ఉండాలని నిర్ణయించామన్నారు. అలాగే ఈ వక్ఫ్ బోర్డులల్లో ముస్లిం మహిళలకు చోటు ఉండడం లేదని తెలిపారు. దీంతో ఈ బోర్డుల్లో ఇద్దరు ముస్లిం మహిళలకు స్థానం కల్పిస్తామన్నారు.మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాదిలో జరగనున్నాయని.. ఆ రాష్ట్రంలో 17 శాతం మైనార్టీల ఓట్లు ఉన్నాయి. అందుకోసమే ఈ బిల్లును తీసుకు వస్తున్నారంటూ ప్రతిపక్షాలు ఆరోపణ చేస్తున్నాయి.

## రాజధాని బైపాస్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్

### త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు



అమరావతి,ఏప్రిల్2: రాజధాని అమరావతి ప్రాంతంలో ముమ్మరంగా కార్యకలాపాలు మొదలైన నేపథ్యంలో ఈ ప్రాంతం మీదుగా వెళ్లే బైపాస్ తక్షణమే అందుబాటులోకి వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డైరెక్షన్స్ ఇచ్చారు. దీంతో రాజధాని ప్రాంతానికి కీలక జాతీయ రహదారి అందుబాటులోకి రావడమే కాకుండా, అక్కడి నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించేందుకు కూడా అవకాశం ఏర్పడుతుంది. కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉన్న విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) ఉంది. అందులోని కాజా - గొల్లపూడి ప్యాకేజీ 17.88 కిలోమీటర్లు. ఇది రాజధాని ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. దీనివల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఎలాంటి ఇబ్బందీ ఉండదు. గ్రిడ్ రోడ్ల వద్ద మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే, బైపాస్ నిర్మాణ పనులు పూర్తియయ్యిపోయాయి. దీంతో బైపాస్ క్రాస్ అయ్యేప్రాంతాల్లో ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు శాశ్వతంగా మూసుకుపోతాయి. ఈ గ్రిడ్ రోడ్లపై రాకపోకలు సాగించేవారు.. బైపాస్ దాటి వెళ్లాలంటే మరో ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలిసినా గత ప్రభుత్వ హయాంలో ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పనులు చేసేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు లేని విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రావడంతో ఎట్టిప రిస్థితుల్లోనూ అక్కడ అండర్‌పాస్‌లు ఉండాల్సిందేనని ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్‌చేసి, అం డర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే ప్లాన్ ఆఫ్ యాక్షన్ జరుగుతుంది. తాజాగా సీఎం చంద్రబాబు, కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో సమావేశం అయ్యి ఇదే అంశంపై చేర్చించారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్న వేళ మొదట బైపాస్ నిర్మాణం పూర్తిచేయాలని, ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించేలా ఇద్దరూ మాట్లాడుకుని, నిర్ణయం తీసుకున్నారు.

## ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం

### అభివృద్దిలో ముందుకు నడిపిస్తాం
### కనిగిరిలో సీబీజీ ప్లాంట్ భూమిపూజలో లోకేశ్



ఒంగోలు,ఏప్రిల్2: ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతు.. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకొచ్చేది పౌరుషం, ప్రేమ.. 2019లో ఎదురు గాలి ఉన్నా నాలుగు సీట్లు గెలిపించారు.. 2024లో 10 సీట్ల లో గెలిపించారు. అమరావతి రాజధానిగా అందరి ఆమోదంతో ప్రకటించాం.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది.. వాటాలు ఇవ్వలేదని రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు తరిమేశారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి తెచ్చిన ప్రాజెక్టు గురించి చెప్పమని పులివెందుల ఎమ్మెల్యే కి సవాల్ చేశాను.. కానీ పులివెందుల ఎమ్మెల్యే నుండి సౌండ్ లేదు.. ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చాము. మా బ్రాండ్ సిబిఎన్.. ఎన్నికల్లో సైకో పాలనకి బైబై చెప్పారు.. రాష్ట్రానికి అనేక కంపెనీ రాబోతున్నాయి.. రిలయన్స్ ఫౌండేషన్ ధీరుబాయి అంబానీ, సీఎం చంద్రబాబు కి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.. ఏపీ అంటే స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చూపిస్తాం.. కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ లు ఏపీలో పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చిందని తెలిపారు. మొదటి ప్లాంట్ నిర్మాణం కనిగిరిలో చేస్తున్నాం.. ఈ పెట్టుబడుల ద్వారా ఏపీలో 2.50లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. కనిగిరిలో యువగళంలో ఇచ్చిన మొదటి హామీని నిలబెట్టు కున్నాను. సిబిజి ప్లాంట్ వలన రైతులకు మేలు జరుగుతుంది.. ప్రకాశం జిల్లా ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది. అందరూ నా చేతులు గీరారు... కొంత మంది కొరికారు. కనిగిరిలో రైల్వే ప్రాజెక్టు కోసం కృషి చేస్తాం.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పవన్ కళ్యాణ్ ఏమనుకున్నా సాధించే వ్యక్తి.. పవన్ కళ్యాణ్ నాకు అన్న.. గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేశారు.. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లి మళ్లీ నిధులు తీసుకువచ్చారు.. వైసీపీ పరిస్థితి చూస్తే జాలేస్తుంది.. వాళ్లు పని చేయరు.. ఇంకొకరిని పని చేయనివ్వరు.. సిబిజి ప్లాంట్ కి వైసీపీ నాయకులు అడ్డుపడొద్దు.. అడ్డుపడే వాళ్ళ పేర్లు రెడ్ బుక్ లోకి ఎక్కుతాయి.. సైకో పాలనకి తెలుగుదేశం పార్టీ తగ్గేదే లేదని ఆనాడే చెప్పా.. 94 శాతం సీట్లలో ఎన్డీఏ కూటమిని గెలిపించారు..

## విశాఖలో ప్రేమోన్మాది దాడిలో తల్లి మృతి

### కూతరు పరిస్థితి విషమం..ఆస్పత్రిలో చికిత్స
### నిందితుడని గంటల్లోనే పట్టుకున పోలీసులు
### ఘటనపై సిఎం బాబు, మంత్రి అనిత దిగ్భ్రాంతి

విశాఖపట్టణం,ఏప్రిల్2: మధురవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్వయంకృషి నగర్‌లో ఓ అమ్మాయి, ఆమె తల్లిపై ప్రేమోన్మాది దాడి చేశాడు. ఈ ఘటనలో తల్లి మృతి చెందగా.. కుమార్తెకు తీవ్రగాయాలయ్యాయి. ప్రేమను నిరాకరించిందనే కోపంతో మధురవాడ స్వయంకృషి నగర్‌లో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో యువతితో పాటు, ఆమె తల్లిపై ఓ వ్యక్తి కత్తితో అతి కిరాతకంగా దాడి చేసి పరారయ్యాడు. ఈ ఘటనలో తల్లి లక్ష్మి మృతిచెందారు. యువతి దివ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన యువకుడు నవీన్‌గా తెలుస్తోంది. బాధితురాలు డిగ్రీ చదువుకొని ఇంటి దగ్గర ఖాళీగా ఉందని సమాచారం. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని లక్ష్మి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో యువతిని నవీన్ అనే వ్యక్తి కొంత కాలంగా వేధింపులకు గురిచేశాడు. అయితే ప్రేమను నిరాకరించడంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించాడు. వెంటనే యువతి ఇంటికి వెళ్లిన యువకుడు కత్తితో యువతితో పాటు ఆమె తల్లిపైనా దాడికి తెగబడ్డాడు. తీవ్రంగా గాయపడిన తల్లి లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా.. యువతి తీవ్రంగా గాయపడింది. ప్రస్తుతం యువతి.. గాయత్రి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. 48 గంటలు గడిస్తే గాని ఆమె పరిస్థితి ఎలా ఉంది అనేది చెప్పలేమని వైద్యులు చెప్పారు. అయితే ఈ ఘటనలో యువతి కూడా మరణించినట్లు వార్తలు రావడంతో దీనిపై ఏసీపీ అప్పలరాజు మాట్లాడుతూ.. యువతికి చికిత్స జరుగుతోందని చెప్పారు. అలాగే విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటనాస్థలికి వెళ్లగా.. అప్పటికే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ, డీసీపీ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. తల్లీకూతుళ్లపై ప్రేమోన్మాది దాడితో స్వయంకృషి నగర్‌లో ఒక్కసారిగా అలజడి నెలకొంది. మరోవైపు మధురవాడ ప్రేమోన్మాది ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడారు. బాధితురాలు దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రేమోన్మాదిని త్వరగా గాలించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్య తల్లి లక్ష్మి మృతిపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్యాప్తులో భాగంగా బృందాలుగా ఏర్పడిన పోలీసులు నవీన్ కోసం గాలింపు చేపట్టారు. నిందితుడిని శ్రీకాకుళం సమీపంలో అదుపులోకి తీసుకొని విశాఖ తరలిస్తున్నట్టు సీపీ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. ఘటన జరిగిన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. ప్రేమోన్మాది ఘాతుకంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## క్లైమాక్స్‌కు చేరిన చంద్రబాబు మోసాలు

### సూపర్ సిక్స్ పథకాలకు నిధులు లేవంటూ అబద్దాలు
### తెల్ల రేషన్ కార్డుదాల సంఖ్యను తగ్గించే ఎత్తులు
### స్థానిక ఎన్నికల్లో వేలుపెట్టి భంగపడ్డ టిడిపి
### స్థానిక ప్రజాప్రతినిధులతో వైకాపా అధినేత జగన్

అమరావతి,ఏప్రిల్2: చంద్రబాబు మోసాలు క్లైమాక్స్‌కు చేరుకుంటున్నాయని, పి-4 అనే కొత్త మోసాన్ని మొదలుపెట్టాడని, మరోసారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫైర్ అయ్యారు.. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో సమావేశమైన ఆయన. కూటమి ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సమాజంలో ఉన్న 20 శాతం పేదవాళ్ల బాగోగులకు 10 శాతం మందికి అప్పగిస్తాననడం దారుణమన్నారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు ఎన్ని ఉన్నాయో చంద్రబాబుకు తెలుసా అన్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే అందులో 1.48 కోట్ల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డుదా రులు ఉన్నారు. వీరంతా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో ఎక్కడా అవినీతి లేదు

### ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడేది లేదు
### అరెస్ట్ చేసి సంబరాలు చేసుకోవడమే మీ లక్ష్యమా
### మాజీమంత్రి ఆర్‌కె రోజా ఘాటు వ్యాఖ్యలు



అమరావతి,ఏప్రిల్2: ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తారన్న భయంతో కేసులు పెడుతున్నారని వైసిపి నేత మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే కేసులు పెట్టండి. మీరు ఎన్ని కేసులు పెట్టినా మేము సిద్ధంగా ఉన్నాం అని సవాల్ చేశారు.. ఆడుదాం ఆంధ్రాలో అవినీతి జరగలేదు. నిబంధనల ప్రకారం ఆడుదాం ఆంధ్రా నిర్వహించాం.. శాప్ చైర్మన్ కు, స్పోర్ట్స్ మినిస్టర్ కు ఏమి సంబంధం లేదని స్పష్టం చేవారు. అసెంబ్లీలో, మండలిలో ఆడుదాం ఆంధ్రాలో ఏ అవినీతి జరగలేదని నివేదిక ఇచ్చారు. రోజాను, కొడాలి నాని, అంబటి రాంబాబు, పేర్ని నానినీ అరెస్టు చేసి సంబరాలు చేసుకోవాలని చూస్తున్నారు.. మేం భయపడబోం అని అన్నారు..ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై రోజా.. ఘాటు వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్ కుటుంబాలను బంగారుమయం చేసుకుంటారేమో.. కానీ, పేద ప్రజలకు చేసేదేమీ లేదన్నారు.. చంద్రబాబు మీటింగులకు వచ్చిన జనం మధ్యలోనే వెళ్లిపోతున్నారు..

## కాకాణి కోసం పోలీసుల వేట

### హైదరాబాద్‌కు ఏపి పోలీసుల రాక
### బంధువులకు నోటీసులు ఇచ్చి తిరుగు పయనం

అమరావతి,ఏప్రిల్2: మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ద రెడ్డి కోసం పోలీసుల వేట కొనసాగుతోంది. తాజాగా హైదరాబాద్‌లోని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లారు. కాకాణిపై అక్రమ మైనింగ్ కేసుతో పాటు- ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదు అయ్యింది. ఇప్పటికే విచారణకు రావాలంటూ కాకాణికి రెండు సార్లు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ విచారణకు మాజీ మంత్రి డుమ్మా కొట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కాకాణి ఇంటికి ఏపీ పోలీసులు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తీవ్రరూపం దాలుస్తున్న హెచ్ సీయూ భూముల వివాదం

హైదరాబాద్, ఏప్రిల్ 2, సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హాఆమిలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానకి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయ్యె హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# జగన్ చేసిన తప్పే రేవంత్ చేస్తున్నారా...



హైదరాబాద్, ఏప్రిల్ 2, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎనుముల రేవంత్ రెడ్డి.. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతలే. ఒకరు ఆంధ్రప్రదేశ్ సీఎంగా పని చేయగా.. మరొకరు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి. ఇద్దరూ తమ ఇమేజ్‌తో తమ తమ పార్టీలను అధికారంలోకి తెచ్చినవారే. అయితే ఇద్దరూ భిన్న ధ్రువాల్లాంటి వారు. తాను సీఎం అయ్యాక జగన్ కనీసం ఫోన్ చేసి విష్ చేయలేదని ఆ మధ్య రేవంత్ స్వయంగా చెప్పారు. రేవంత్ గతంలో టీడీపీలో పని చేయడం.. చంద్రబాబు శిష్యుడనే ముద్ర.. తెలుగుదేశం అనుకూల మీడియా సపోర్ట్ ఉండటంతోపాటు.. జగన్, కేసీఆర్ మధ్య మంచి సంబంధాలు ఉండటమే దీనికి కారణం కావచ్చు.ఇక ఇద్దరి మధ్య సారూప్యతల విషయానికి వస్తే.. ఇద్దరూ జగమొండిగా పేరు తెచ్చుకున్నవాళ్లే. ఎన్ని ఆటంకాలు వచ్చిన తమకు నచ్చిన పని చేసుకుంటూ ముందుకెళ్లే స్వభావం ఉన్న నేతలే వీరిద్దరూ. అదే వీరి బలం, అదే వీరి బలహీనత కూడా.తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా దుమారం రేపుతున్న వేళ.. రేవంత్ రెడ్డి చేస్తున్న పని జగన్‌ను గుర్తుకు తెచ్చింది. జగన్ అధికారంలో ఉన్నప్పుడు.. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చి.. విశాఖపట్నాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన సంగతి తెలిసిందే కదా. మరోసారి అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన వ్యవహారాలు చక్కబెట్టాలని జగన్ భావించారని.. అందుకే రుషికొండపై ప్యాలెసులు నిర్మించారని చెబుతుంటారు.ఈ ప్యాలెస్‌ల నిర్మాణం కోసం సముద్రపు ఒడ్డున పచ్చల హారంలా ఉండే రుషికొండకు గుండుకొట్టినట్టుగా చేశారంటూ గతంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టాయి. రుషికొండ ప్యాలెస్ వ్యవహారం ఎన్నికల ప్రచారంలో టీడీపీకి, కూటమికి ఓ అస్త్రంలా పనికొచ్చింది. ఈ వ్యవహారం వైసీపీని ఇరుకునపెట్టింది. విశాఖపట్నంతోపాటు ఉత్తరాంధ్రలో వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది.ఇప్పుడు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలోనూ రేవంత్ రెడ్డి సర్కారు పట్ల జనంలో వ్యతిరేకత కనిపిస్తోంది. న్యూట్రల్‌గా ఉండేవారు సైతం సోషల్ మీడియాలో ఈ విషయమై గళం విప్పుతున్నారు. ఇక బీఆర్ఎస్, బీజేపీ సంగతి చెప్పక్కర్లేదు. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూమే కావచ్చు.. దానికి హెచ్‌సీయూకి సంబంధం లేని మాట నిజమే కావచ్చు. కానీ ఆ 400 ఎకరాల భూమి కాలక్రమంలో ఓ చిట్టడివిలా మారింది. ఈ చిట్టడివిలో రకరకాల చెట్లు, పక్షులు, వన్యప్రాణులు ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అక్కడ నీటి వనరులు కూడా ఉన్నట్లు వీడియోలను బట్టి తెలుస్తోంది. జేసీబీలు చదును చేస్తున్నప్పుడు నెమళ్లు రోదిస్తున్న వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# ఆర్థిక వనరుగా మారిన ఇప్పపువ్వు

## మన్ కీ బాత్ లో మోడీ ప్రస్తావన



అదిలాబాద్, ఏప్రిల్ 2,ఇప్పపువ్వు.. వేసవి కాలంలో మాత్రమే లభించే ప్రత్యేకమైన పువ్వు. ఈ పువ్వు ఆదివాసీలకు ఆర్థిక వనరుగా మారి జీవనోపాదినిస్తోంది. గత దశాబ్దం క్రితం ఈ ఇప్పపూలతో నాటు సారా తయారుచేసే వారే గిరిజనులు. ప్రభుత్వం సహయ సహకారాలు అందించడంతో గిరిజన మహిళల రక్తహీనతను తగ్గించేందుకు ఇప్ప పువ్వుతో లడ్డూలను తయారు చేసేందుకు ముందుకొచ్చారు ఆదివాసీ గిరిజన మహిళలు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దేశంలోనే తొలిసారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద భీంబాయి సహకార సంఘం పేరిట ఇప్పపువ్వు లడ్డూల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో 1,845, కుమురం భీం అసిఫాబాద్ జిల్లాలో 817 మంది గిరిజన గర్భిణులకు ఈ ఇప్పపువ్వు లడ్డూలను అధికారులు అందించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ స్కూళ్లలో చదువుతున్న గిరిజన విద్యార్థినులకు ఈ లడ్డూలను సరఫరా చేస్తున్నారు. అధికారులు నెలకు దాదాపు 20 క్వింటాళ్ల ఇప్పపువ్వు లడ్డూలను భీంబాయి సంఘం నుంచి కొనుగోలు చేసి విద్యార్థినులకు అందిస్తున్నారుమన్ కీ బాత్‌లో ఈ విషయాన్ని మోదీ ప్రస్తావించడంతో సర్వత్ర ఇప్పపువ్వు లడ్డూ చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా సోదరీమణులు ఇప్పపువ్వుతో కొత్త ప్రయోగం చేశారన్నారు మోడీ. రకరకాల వంటలు చేస్తున్నారని.. వీటిని ప్రజలు చాలా ఇష్టంగా తింటున్నారని? వారి వంటల్లో ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయం, కమ్మదనం కనిపిస్తుందని ప్రదాని మోదీ ప్రశంసించారు. ప్రధాని ప్రశంసించడంపై భీంబాయి ఆదివాసీ మహిళా సంఘం అధ్యక్షురాలు కుమ్ర భాగుబాయి, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పరిశ్రమను విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.ఇప్పపువ్వుతో తయారు చేస్తున్న లడ్డూలను గిరిజన గర్భిణులు, బాలింతలు, రక్తహీనతతో బాధపడుతున్న వారికి కూడా అందజేస్తున్నారు. ఒక లడ్డూ 20 గ్రాముల బరువుంటుండగా.. కిలో లడ్డూల ధర రూ.300గా నిర్ణయించారు. కిలో లడ్డూ తయారీకి 400 గ్రాముల ఇప్పపువ్వులు, 190 గ్రాముల బెల్లం, 190 గ్రాముల పల్లీలు, 190 గ్రాముల నువ్వులు, 30 గ్రాముల కిస్మిస్, మంచి నూనెను కలిపి తయారు చేస్తారు. లడ్డూల తయారీ కోసం ముందుగా ఇప్పపువ్వును సేకరిస్తారు. సేకరించిన ఇప్పపువ్వును ఆరుబయట ఎండలో ఆరబెడతారు. ఆ తర్వాత వాటిని నూనెలో వేయిస్తారు. వేయించిన నువ్వులు, పల్లీలను దానికి జత చేసి చల్లబడ్డాక బెల్లం కూడా కలుపుతారు. ఈ పదార్థాలతో పాటు కిస్మస్, యాలకులు, మిరియాలపొడి కలిపి ఉండలుగా చుట్టి లడ్డూలు తయారు చేస్తున్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ లో ఆదివాసి ఆహారం పేరిట ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డు తయారీ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. భీంబాయి ఆదివాసీ మహిళ సహకార సంఘం అధ్వర్యంలో ఈ లడ్డూ కేంద్రాన్ని 12 మంది ఆదివాసీ మహిళలు కలిసి నడిపిస్తున్నారు. టీం లీడర్ గా కుమ్ర భాగుబాయి దీన్ని ముందుకూ తీసుకెళ్తున్నారు. గత ఐదేళ్ల కిందట అప్పటి జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ ఈ లడ్డూ కేంద్రానికీ సహకారం అందించారు. దీంతో ఆదివాసీ మహిళలు స్వయం ఉపాధిని పొందుతూ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసి మహిళలలు నెలకొంటున్న రక్త హీనత సమస్యను సైతం దూరం చేస్తున్నారు. ఇప్పపువ్వు ఈ వేసవిలో వస్తుంది. వేసవిలో లభించే ఈ ఇప్పపువ్వులను ఆదివాసి మహిళలు వేకువజామున వెదురుబుట్టలలో సేకరించి ఇంటికి తీసుకొచ్చి ఎండలో ఆరబెట్టి ఈ ఇప్ప పూలతో రక రకాల వంటకాలు తయారు చేసుకొని తింటారు.ఈ ఇప్పపువ్వులను లడ్డు కేంద్రానికి సైతం విక్రయిస్తూ ఆదివాసీ మహిళలు ఉపాధిని సైతం పొందుతున్నారు. ఈ లడ్డులను ఆర్డర్లు ఉన్న చోట బాక్సులలో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ లడ్డు తినడానికి ఎంతో కమ్మగా రుచికరంగా ఉంటుంది. ఈ రుచికరమైన ఇప్ప పువ్వు లడ్డులను తింటే మంచి బలం వస్తుంది, ఆరోగ్యానికి ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా మహిళలకు ఉన్న రక్త హీనత సమస్య బాగుపడుతుంది. ఈ లడ్డూ తింటే రక్తం వృద్ధి చెందుతుంది. ఆదివాసీ మహిళల స్వయం కృషిని అభినందిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పలు సంస్థలు అవార్డులను సైతం అందించారు. 2023లో ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆది మహోత్సవ్ నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ కార్యక్రమంలో.. స్కిల్ డెవలప్‌మెంట్.. ఇక్రిశాట్, జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓలు అవార్డులను అందజేశారు.ఇదే విషయాన్ని ఉగాది పర్వదినం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోదీ ఇప్పపువ్వు లడ్డూపై ప్రశంసలు కురిపించారు. ఇటివలే రాష్ట్ర ప్రభుత్వం తరపున జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లి ఇప్పపువ్వు లడ్డు వంటకాల తయారీ గురించి అక్కడి ప్రజలకు అవగాహన కలిగించారు భీంబాయి సంఘం సభ్యులు. ఇప్పపువ్వులతో శరీరానికి ఎంతో మేలని, ఈ లడ్డు తినడం వల్ల కండరాలు బలంగా ఉండడంతో పాటు మోకాళ్ళ నొప్పులు రక్తహీనత మొదలైన వ్యాధులను నియంత్రిస్తుందని రక్తం వృద్ధి చెందుతుందని ఇక్రిశాట్ పరిశోధనలోను వెల్లడైందని తెలిపారు.ఆదివాసీ మహిళల కృషిని, వారు తయారుచేసిన పోషకమైన లడ్డూలను ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. ఇది వారి స్వయం ఉపాధికి ఉదాహరణ మాత్రమే కాదు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఈ గిరిజన మహిళల విజయగాథ స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను ఎలా సృష్టించవచ్చో, సమాజంలో సానుకూల మార్పును ఎలా తీసుకురావచ్చో చూపిస్తుందని ప్రధాని మోదీ కొనియాడారు.

# డెడ్ స్టోరేజీకి చేరిన మూసి నది

నల్గొండ, ఏప్రిల్ 2, ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత అతిపెద్ద సాగు, తాగునీటి వనరుగా ఉన్న మూసీ రిజర్వాయర్ లో నీరు అడుగంటింది. జిల్లాలో వర్షాలు సరిగ్గా పడకపోవడం, వేసవిలో ఎండలు తీవ్రం కావడం, ఆయకట్టులో రెండు సీజన్లలో పంట సాగుకు నీటిని విడుదల చేయడంతో మూసీ రిజర్వాయర్లో రోజురోజుకూ నీటిమట్టం తగ్గుతోంది. 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసీ రిజర్వాయర్ ప్రస్తుతం 622 అడుగులకు పడిపోయింది. ఆయకట్టులో యాసంగి వరి పంటలు కోతకు రావడంతో ఇటీవల కాల్వలకు నీటి విడుదల నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టుకు లీకేజీల సమస్య వేధిస్తుంది. పూడిక తీయకపోవడంతో క్రమంగా నీటి నిల్వ సామర్థ్యం 4 టీఎంసీల నుంచి ఒక్క టీఎంసీకి పడిపోయింది. మరోవైపు ఉన్న నీటి నిల్వలో ఆవిరి, సీపేజీ, లీకేజీ రూపంలో ప్రతిరోజూ 30 క్యూసెక్కుల నీరు వృథా అవుతోంది. ఆయకట్టులో ప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించి వరి పంట కోతకు రావడంతో ఒకట్రెండు రోజుల్లో కాల్వలకు నీటి విడుదలను నిలిపివేయనున్నారు. 4.46 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల మూసీ రిజర్వాయర్లో ప్రస్తుతం 0.75 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో 622 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా మరో ఎనిమిది అడుగుల నీరు తగ్గితే నీటిమట్టం డెడ్ స్టోరేజీకి చేరుకుంటుంది. 615(0.5 టీఎంసీలు) అడుగులకు నీటిమట్టం చేరితే ఒండ్రుతో కూడిన నీరు మాత్రమే రిజర్వాయర్లో ఉంటుంది. కనీసం పశువులు తాగేందుకు కూడా వీలుండదు. మరో రెండు నెలలు గడిస్తే గాని వర్షాలు కురిసి రిజర్వాయర్లో లోకి నీరు వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు ప్రాజెక్టులో నీరు పూర్తిగా అడుగంటే ప్రమాదముందని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత యాసంగి సీజన్ వరి పంట చేతికొచ్చే వరకు నీరందిస్తారోలేదోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ఆయకట్టులో పరిధిలోని నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో 42 గ్రామాల్లో 33 వేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. గతేడాది జూన్లో మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడం వల్ల వానాకాలం, యాసంగి సీజన్లో రెండు పంటలకు నీటిని విడుదల చేశారు. గత డిసెంబర్ 20 నుంచి యాసంగి పంట సాగుకు మూసీ కుడి, ఎడమ కాల్వలకు అధికారులు మొదటి విడత నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం రెండు కాల్వలకు చివరిదైన నాలుగో విడత నీటి విడుదల కొనసాగుతోంది. కుడి కాల్వకు 201 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 147 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

# ధర్మ పరిరక్షణకు సనాతన హిందూ ధర్మమే మార్గం

## పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి

పెద్దపల్లి ప్రతినిధి: ధర్మ పరి రక్షణకు సనాతన హిందూధర్మమే సర్వజగద్రక్ష అని శ్రీశ్రీశ్రీ శాంతానందస్వామి అన్నారు. విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయ యాత్ర ఆయన ప్రసంగిస్తూ, ధర్మరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు హనుమంతుడివలే కదలాలని పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మమే ప్రపంచానికి మూల దారమని అభివర్ణించారు.విశ్వవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మం వేగంగా విస్తరిస్తోందని, బలమైన ప్రాచీన మూలాలే ఇందుకు కారణమని పేర్కొన్నారు. అనేక యేళ్ళపాటు హిందూధర్మం పట్ల విషాన్ని చిమ్మిన పాలకుల అసలు నిజస్వరూపం బయటపడుతోందన్నారు. హిందూ ధర్మాన్ని మరిన్ని తరాలకు అందించేలా తమ కార్యచరణ ఉండబోతుందన్నా రు. బజరంగదళ్ చేపట్టిన వీరహనుమాన్ విజయయాత్రతో పట్టణ మంతా మారుమ్రోగి పోయింది. జిల్లా వ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పట్టణం కాశాయవర్ణంగా మారింది.



శోభాయాత్ర సందర్భంగా హనుమంతుడి ఉత్సవమూర్తి ప్రత్యేకంగా నిలిచింది. కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ శోభాయాత్రలో జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, రాష్ట్ర నాయకులు అయోధ్య రవి, నగర కార్యదర్శి కొట్టె మహేందర్, బజరంగదళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, బజరంగదళ్ పెద్దపల్లి నగర కన్వీనర్ బోలవేన మణిదీప్ యాదవ్, వేల్పుల రమేష్, సత్సంగ ప్రముఖ్ బొమ్మకంటి రవికుమార్, పెరిక శ్రీను, పొలం మహేష్, రైతు రాకేష్, గాండ్ల అభిరామ్, గుమ్మడి వంశీ, అఖిల్, గుమ్మడి సిద్దు, సాయి, బిజెపి నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్ కుమార్, జంగా చక్రధర్ రెడ్డి, పెండ్యాల కరుణాకర్, వెల్మంపల్లి శ్రీనివాస రావు, పర్శ సమ్మయ్య, మౌటం నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి కొరత షురూ...



హైదరబాద్, ఏప్రిల్ 2, హైదరాబాద్ నగరంలో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ.. దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో.. కేవలం 27 చదరపు కిలోమీటర్లలోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని.. మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నట్లు నిర్ధారించారుపరిణామం.. నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా.. ఎఐఇం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు.గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్పటికీ.. అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుండానే.. మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల.. నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో.. నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి.ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో.. జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద్‌లోని అగ్రనగరాలు.. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి. పలు అపార్ట్మెంట్లలో బోర్లు పని చేయక.. వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి.. పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. జల వనరులను సురక్షితంగా కాపాడుకోవడం.. వాటి వినియోగాన్ని సక్రమంగా నిర్వహించడం.. తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను నివారించడానికి ప్రజలు , అధికారులు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కాలువలో మహిళ మృతదేహం

వికారాబాద్ పెద్దేముల్ మండల కేంద్రంలో పెద్ద కానల్ వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం అయింది. మహిళ ఒంటిపై ముఖంపై కాల్చిన గాయాలు. వున్నాయి. దుండగులు హత్య చేసి నీటి కాలువలో పడేసినట్టుగా అనుమానాలు వున్నాయి. పెద్దమూల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.


# ఉప్పల్ స్టేడియంను ముట్టడించిన యూత్ కాంగ్రెస్

హైదరాబాద్ హెచ్ సి ఏ వైఖరిని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ క్రికెట్ స్టేడియం ను యూత్ కాంగ్రెస్ నాయకులు ముట్టడించారు. హెచ్ సి ఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేసారు.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య

## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కొసం భుక్తి కొసం వెట్టిచాకిరి విముక్తి కొసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే మొదటగా గుర్తొచ్చేది తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య. 03 ఏప్రిల్ 1927లో వరంగల్లు జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబములో జన్మించాడు. ఇతని అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్టు పార్టీ గ్రామ నాయకుడు. విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డి తల్లి జానకమ్మా దొరసాని. ఆమె కడికవెండిలో వుండేది. ఈమె ప్రజల పట్ల అతి క్రూరంగా వ్యవహరించేది. మనషులను వెట్టిచాకిరి చేయించడంలో వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించడంలో పేరుగాంచింది. వెట్టి చాకిరికి దోపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట సేనాని ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కడివెండి వెళ్లి ఆంధ్ర మహా సభ సందేశాన్ని ప్రజలకు వినిపించాడు. దీంతో గ్రామంలో సంఘమేర్పడింది. ఉత్సాహంగా యువతీ యువకులు ముందుకొచ్చారు. దిన దినంగా కడివెండిలో సంఘం బలంగా అయింది. వెట్టచాకిరిని నిర్మూలించారు. దొరలు, విసునూర్ ల ఆటలను అరికట్టించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినమా నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. 1946 జులై 2 న విసునూర్ నైజాం అల్లరి మూకలు రౌడీలతో 40 మంది వచ్చారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని విసునూర్, నిజాం, రజాకర్లను తరిమికొట్టారు. కడివెండి గ్రామంలో 1946 జులై 4న దేశ్‌ముఖ్ తొత్తులకు, రజాకార్లకు వ్యతిరేకంగా గుత్పల సంఘం తిరుగుబాటు లేవదీసింది. మల్లయ్య, కొమురయ్య నాయకత్వంలో ఆ తిరుగుబాటు ముందుకు సాగింది. మల్లయ్య, కొమురయ్యలను మట్టుబెడితే ఉద్యమం ఆపేయవచ్చునని జానకమ్మ దొరసాని ఆలోచించింది. దొరలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఊరేగింపుగా గడీ దగ్గరకు ర్యాలీ రాగానే రజాకార్లు, దొర బంట్లు గడీ లోపలి నుంచి జనంపైకి కాల్పులు జరిపారు. తొలుత దొడ్డి మల్లయ్య మోకాళ్లలో, మంగలి కొండయ్య నుదుట, దొడ్డి నర్సయ్య మోచేతి గుండా తూటాలు వెళ్లాయి. దొడ్డి కొమురయ్య పొట్టను చీల్చుకుంటూ తూటాలు పోవడంతో రక్తపు మడుగులో అతను నేలకొరిగాడు. కొమురయ్య రక్తంతో అక్కడి నేలంతా తడిచింది. నైజాం అల్లరి మూకలు, విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతారగా తెలంగాణ విప్లవంలో చెరగని ముద్రవేసుకున్నాడు దొడ్డి కొమురయ్య. మరణ వార్త జనగాం ప్రాంత ఆంధ్రమహాసభ కార్యకర్తలందరకీ విషాదకరమైన వార్తయింది. దేశ్‌ముఖ్, విసు నూర్ ఆగడాలన ఎదుర్కోవవడానికి పాలకుర్తి ప్రాంతం నుంచి యాదగిరిరావు, నిర్మల్ కృష్ణమూర్తి, నాయకత్వంలో ఆరు వేల మంది ప్రజాసైన్యం బయలుదేరింది. అప్పటి వరకూ శాంతియుతంగా సాగిన తెలంగాణ విముక్తి పోరు కాస్తా కొమురయ్య అమరత్వంతో రక్తానికి రక్తం.. ప్రాణానికి ప్రాణం.. అనే నినాదంతో సాయుధ పోరాటంగా మారింది. కొమురయ్య మరణంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం పోటెత్తడంతో దొరల గడీ నేలమట్టమైంది. కొమురయ్య త్యాగంతో మొదలైన పోరాటం హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఆంధ్ర మహాసభ కమ్యునిస్టు పార్టీగా అవతరించింది. ఎందరో నేతలు రైతులతో భుజంభుజం కలిపి తుపాకులు పట్టారు. దున్నే వాడిదే భూమి నినాదం మార్మోగింది. లక్షల ఎకరాల భూమి లేని పేదలకు పంచబడ్డాయి.

# ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్



## -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. క్రీ.శ. ఫిబ్రవరి 19, 1630వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహాజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ కున్బీ కులానికి చెందినవారు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది. శివాజీ తండ్రి షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా పనిచేస్తూ మొఘల్ రాజులకు వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహీ ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్ధాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలుకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు. సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సూల్తానులలో యుద్ధాలకు తలపడిన శివాజీ బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్‌ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు తెలుసుకుని ఆయనను రెచ్చకొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భావానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్‌ఘడ్ కోట లోసమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు. శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడుల్లో సైనాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్‌ఖాన్ మరణాన్ని సహించలేని బిజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠాయోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు.

శివాజీ పరాక్రమాలను తెలుసు కున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందుజాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్‌లో మోహ రిస్తాడు. సమిపంలోని పన్‌హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటనుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర్య రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్‌హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం. శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్‌సేనల ముందు మరాఠి సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్ లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటుచేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంలో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరం పై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకునిక్రమంగా మొఘలుల, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు. మొఘల్ సర్దార్‌గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో అవమానపరుస్తాడు. మరాఠీల తిరుగుబాటుకు బయపడి శివాజీని హతమర్చకుండా అతిధిగృహంలోనే బందీచేస్తాడు. చాకచాక్యంతో అక్కడినుంచి తప్పించున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికీ లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకావ్యవస్థను ఏర్పాటుచేసుకుంటాడు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది. (ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోట ను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగాపరిశిలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు హాయంతో కోట లోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు. అయితే ఈ పోరులో తానాజీ మరణిస్తాడు. కోటను గెలిచాం కాని సింహాన్ని కోల్పోయామని ఆవేదన చెందిన శివాజీ ఆ కోటను సింహఘడ్ గా మార్చాడు. మరాఠాసామ్రాజ్యాన్ని వ్యాపించచేసిన శివాజీకి రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి బిరుదును ప్రదానం చేస్తారు. ఎన్నో కోటలపై దండయాత్రలు చేసిన శివాజీ ఏ మతానికి చెందిన పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. మొగలులకు, సుల్తాన్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొలువులో అనేకమంది ముస్లింలు ఉండేవారు. సైన్యంలో మూడొంతులు ముస్లింలే. శివాజీకి సర్వసైన్యాధ్యక్షులుగాదౌలత్‌ఖాన్, సిద్ధిక, నావికాదళానికి ఇబ్రహీం ఖాన్, మందుగుండు విభాగానికి అధ్యక్షుడుగా సిద్ది ఇబ్రహీం బాధ్యతలు నిర్వహించేవారు. పరస్త్రీలను మాతృ సమానురాలుగా చూసిన గొప్ప వ్యక్తి శివాజి. గెరిల్లా విధానంలో పోరాటం, కొత్త ఆయుధాలను కనుగొవడం శివాజీ అవలంభించిన యుద్ధవై?పుణఅయాలే. 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేస్తూ మూడువందల కోటలను తన ఆధీనంలో ఉంచుకుని, లక్షమంది సైన్యాన్ని తయారు చేసిన శివాజీ కొండలపై సాంకేతిక విలువలతో శత్రుదుర్భేధ్యమైన కోటలను నిర్మించడంలో ప్రపంచఖ్యాతిని సొంతం చేసుకున్నాడు. నాసిక నుంచి మద్రాసు వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించాడు.

# ఇది రాజ్యాంగ వ్యతిరేక బిల్లు : వై ఎస్ షర్మిల



విజయవాడ ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు. ఇది మైనారిటీలను అణిచివేసే కుట్ర. రాజ్యాంగ వ్యతిరేక బిల్లని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే నియంత మోడీ అజెండా. పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే ఈ దేశానికి ఇవ్వాళ బ్లాక్ డే. దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే ఒక చర్య. ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా మరొకటి కాదు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగామని అన్నారు. దేవుడికి ఇచ్చిన ఆస్తిని కాజేసి మోడీ బినామీలకు, మోడీ దోస్తులకు వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నా. వారి వేదన వినకుండా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య. వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోకపోవడం మోడీ నియంతృత్వ విధానానికి నిదర్శనం. వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణ కలెక్టర్లకు అప్పగించడం, వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం, వక్ఫ్ ఆస్తులు 12 ఏళ్ళుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం, 300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్ లు అడగడం, వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే 5 ఏళు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని.. - నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యతిరేక చర్యలేనని అన్నారు. మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ,జనసేన పార్టీలు మద్దతు పలకడం దారుణం. ఇది అత్యంత శోచనీయం. టీడీపీ సెక్యులర్ పార్టీ ముసుగు తొలిగింది. చంద్రబాబు మోసం బయటపడింది. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇచ్చి, వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీలు ఇచ్చి, మరోపక్క పార్లమెంట్ లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం పచ్చి మోసం. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విప్ జారీచేసిన చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

# కొడాలి నాని బైపాస్ సర్జరీ విజయవంతంగా జరగాలని కాంక్షిస్తూ

## - దేవాలయాల్లో పూజలు,చర్చిల్లో ప్రార్థనలు చేసిన వైకాపా నేతలు,అభిమానులు

హృద్రోగ సమస్యలతో ముంబైలోని ఏషియన్ ఇన్స్టిట్యూట్ హార్ట్ హాస్పటల్లో బైపాస్ సర్జరీ చేయించుకుంటున్న మాజీ మంత్రి కొడాలి నాని శస్త్ర చికిత్స విజయవంతంగా జరగాలని కాంక్షిస్తూ, గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కొడాలి నాని అభిమానులు పట్టణంలోని దేవాలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం, నీలా మహల్ రోడ్ లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయంలో పూజలు చేసి నాయకులు ఒక్కో దేవాలయంలో నూటొక్క కొబ్బరికాయలు కొడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డులోని ఊఎ చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో వైసిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, ఎంపీపీ పెయ్యల ఆదాం, వెంపటి సైమన్ తదితర నాయకులు మీడియాతో మాట్లాడారు. శాసనసభ్యుడిగా గుడివాడ ప్రజలకు 20 ఏళ్లుగా కొడాలి నాని ఎన్నో సేవలు అందించారన్నారు. నేడు ప్రియతమ నాయకుడు కొడాలి నానికు హాస్పిటల్లో జరుగుతున్న బైపాస్ సర్జరీ, విజయవంతంగా జరగవాలని కాంక్షిస్తూ ఉదయం మసీదుల్లో ప్రార్థనలు, దేవాలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేశామన్నారు. దేవుళ్ళ దీవెనలతో కొడాలి నాని సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకొని, ఆయురారోగ్యాలతో తిరిగి ప్రజా జీవితంలోకి రావాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకొంకితల ఆంజనేయ ప్రసాద్, దుడ్డు చిన్న, లోయ రాజేష్ , అగస్త్యరాజు కృష్ణమోహన్, మాదాసు వెంకటలక్ష్మి, తోట రాజేష్, రమణ కుమార్, మూడెడ్ల ఉమా, హారిక, గుడ్లవల్లేరు రవి, షేక్ బాజీ, అలీ బేగ్ రమీజా,ఔ.మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ పామర్తి రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా జాప్యానికి జగనే కారణం: మంత్రి నిమ్మల రామానాయుడు



విజయవాడవిజయవాడ క్యాంపు కార్యాలయం లో హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ సిఈలు, ఎస్ఈలు, ఈఈలు మరియు ఏజెన్సీల ప్రతినిధులు హజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలకు జీవనాడి అయిన హంద్రీ నీవా ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ?ఏడాది బడ్జెట్లో అత్యధికంగా హంద్రీనీవాకు రూ. 3243 కోట్లు చంద్రబాబు కేటాయించారు. హంద్రీనీవా పాపానికి, జాప్యానికి రాయలసీమ బిడ్డననే చెప్పుకునే జగనే కారణం. 2014 -19 టీడీపీ పాలనలో హంద్రీనీవాకు 4000 కోట్లు ఖర్చు పెడితే వైసీపీ పాలనలో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వం హంద్రీనీవ కరెంటు బిల్లులు కూడా చెల్లించకుండా బకాయులు పెట్టిందని అన్నారు

# ఆదోని లో అమరావతి ఎగ్జిబిషన్ ప్రారంభించిన వెల్లాల లలితమ్మ

ఆదోనిపట్టణములో మొట్టమొదటి సారిగా రోబోటిక్ టెక్నాలజీ తో ఏర్పాటు చేసిన అమరావతి రోబోటిక్ ఎగ్జిబిషన్ను ఆదోని 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి రోబోటిక్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే అమరావతి ఎగ్జిబిషన్ రాబోయే వేసవి సెలవులలో పిల్లలకు పెద్దలకు మంచి వినోదాన్ని అందించేందుకు వివిధ రకాలైన జాయింట్ వీల్, కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్ మొదలైన వినోదాత్మక మిషనరీతో పాటుగా చాలా సరసమైన ధరలకు పిల్లలకు ఆటవస్తువులు, మహిళలకు గృహోపకరణాలు ఆదోని ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు ఎగ్జిబిషన్ నిర్వాహకులు సురేష్, గోపాల్, రమేష్ గార్లకు ధన్యవాదములు తెలుపుతున్నానని లలితమ్మ అన్నారు. కాబట్టి వేసవి సెలవులలో ఆదోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు కౌన్సిలర్ లలితమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో బిజెపి సౌత్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బిజెపి సీనియర్ నాయకుడు మునిస్వామి,నబిసాబ్,ఉరుకుందప్ప, శ్రీరాములు,ఈరన్న, నాగేష్, మహేష్ నాయక్, ప్రదీప్ మొదలైన వారందరూ పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల నిరసన

విశాఖపట్నంమున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ ధర్నాకు దిగారు. సిఐటియూ రాష్ట్రకమిటీ నిర్ణ యం మేరకు రోడెక్కిన కార్మికు లు ... తక్షణమే సమస్యలపై ప్రభు త్వం స్పందించాలని డిమాండ్ చేశారు. రైల్వే డిఆర్ఎం ఆఫ2స్ నుంచి గాంధీ విగ్రహం వరకు జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ర్యాలీ, మహాధర్నాకు దిగారు. ఈదర్నాకు ముఖ్య అతిథిగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు హాజరయారు. గత ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెసి కార్మికులకు న్యాయం చెయాలని డిమాండ్ చేశారు...

## దివాన్ చెరువు లో ఎద్దు వీరంగం

రాజానగరంతూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం దివాన్ చెరువులో ఎద్దు హల్ చల్ చేసింది. రోడ్లపై వెళుతున్న పలువురిని గాయపరిచింది. ఎద్దు మనుషులపై దాడి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఘటనతో స్థానికులు భయాందోళనకు గురవతున్నారు. పురవీధుల్లో ఎద్దు రంకెలు వేస్తూ సంచరిస్తూ ఉండడంతో పరుగురులు తీసారు. దివాన్ చెరువు పంచాయతీ అధికారులు, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఎద్దును పట్టుకోవాలంటూ స్థానికులు డిమాండ్ చేసారు.


# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్ధాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ర్పభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కిపోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్ల,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట



చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్దకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?







ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఎబా) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్ ! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7-14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబే గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా-కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి



సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.




# పూరీని విమర్శించిన నెటిజన్‌పై ఫైర్ అయిన యాక్టర్



హిట్టూ ఫ్లాపుతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్లే డైరెక్టర్లలో డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఒకరు. పూరీ డైరెక్షన్ కు, ఆయన టేకింగ్ కు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్ గా ఓ వెలుగు వెలిగిన పూరీ జగన్నాథ్ గత కొన్ని సినిమాలుగా సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్నారు. పూరీ ఆఖరిగా హిట్ చూసింది ఇస్మార్ట్ శంకర్ సినిమాతోనే.ఆ సినిమా తర్వాత విజయ్ దేవరకొండ తో పాన్ ఇండియా స్థాయిలో లైగర్ సినిమా చేస్తే అది డిజాస్టర్ అయింది. తర్వాత కొంత గ్యాప్ తీసుకుని ఇస్మార్ట్ శంకర్ కు సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ చేస్తే అది ఇంకా ఘోరంగా ఫ్లాపైంది. దీంతో పూరీపై ఉన్న నమ్మకం పోయింది. ఇలాంటి టైమ్ లో పూరీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తాడా అనుకుంటున్న టైమ్ లో పూరీ అందరికీ షాకిస్తూ విజయ్ సేతుపతితో ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. గత కొన్నాళ్లుగా వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా వస్తుందని వార్తలు వినిపిస్తున్నప్పటికీ అందులో నిజమెంత అని అందరూ లైట్ తీసుకున్నారు. అయితే పూరీ అందరికీ షాకిస్తూ ఉగాది రోజున ఈ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ లో ఛార్మీ, పూరీ కలిసి ఈ సినిమాను నిర్మించనున్నారు. విలన్ గా, హీరోగా, సపోర్టింగ్ ఆర్టిస్టు గా పలు భాషల్లో పేరు తెచ్చుకున్న విజయ్ సేతుపతి లాంటి నటుడితో పూరీ సినిమాను అనౌన్స్ చేసి అందరితో క్రేజీ కాంబినేషన్ అనిపించుకుంటున్నారు.పూరీ తో విజయ్ సేతుపతి సినిమా చేస్తున్న విషయాన్ని పలువురు నెటిజన్లు జీర్ణించుకోలేకపోతున్నారు. పూరీ అవుట్‌డేటెడ్ అయ్యారని, మహారాజా లాంటి సూపర్ హిట్ తర్వాత పూరీ డైరెక్షన్ లో సినిమా చేయడానికి ఎలా ఒప్పుకున్నారని సేతుపతిని అడుగుతూ పూరీని విమర్శిస్తూ ఓ నెటిజన్ పోస్ట్ పెట్టగా, ఆ పోస్టుకు యాక్టర్ శాంతను భాగ్యరాజ్ స్పందించారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి సంబంధించిన వ్యక్తుల గురించి అలా మాట్లాడొద్దని, సోషల్ మీడియాలో పోస్ట్ చేసేటప్పుడు సరైన పదాలు వాడటం నేర్చుకోవాలని, పూరీ ఓ ఫేమస్ డైరెక్టర్. ఆయనకు గౌరవం ఇవ్వడం నేర్చుకోమని శాంతను పోస్ట్ చేయడంతో ఆ నెటిజన్ సారీ చెప్పి పూరీని విమర్శిస్తూ చేసిన పోస్ట్ ను తన సోషల్ మీడియా నుంచి డిలీట్ చేశాడు. ఇదిలా ఉంటే పూరీ జగన్నాథ్-విజయ్ సేతుపతి కాంబినేషన్ లో రానున్న సినిమా ఈ ఏడాది జూన్ నుంచి సెట్స్ పైకి వెళ్తుందని, ఈ సినిమాకు బెగ్గర్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

# దుమ్ముదులుపుతున్న చిన్న సినిమా

కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు స్టార్ హీరో సినిమానా?, స్టార్ డైరెక్టర్ సినిమానా? అని చూడటం లేదు. చిన్న సినిమా అయినా సరే కంటెంట్ ఆలోచింపజేసే విధంగా ఉంటే ఆ సినిమాలకు బ్రహ్మరథం పడుతున్నారు. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఇది చాలా సినిమాల విషయంలో రుజువైంది కూడా. తాజాగా మరోసారి చిన్న సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతూ కలెక్షన్‌ల వర్షం కురిపిస్తుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై నిర్మించిన తాజా చిత్రం 'కోర్ట్ : స్టేట్ వర్సెస్ నోబడీ'. ప్రియదర్శి కీలక పాత్రలో నటించగా హర్షా రోషన్, శ్రీదేవి, శివాజీ ప్రధాన పాత్రల్లో నటించారు. థియేటర్‌కి తక్కువ.ఓటీటీకి ఎక్కువ అనే కామెంట్‌లు నిర్మాణం నుంచే వినిపించినా సినిమాపై నమ్మకంతో హీరో నాని ఈ మూవీని థియేట్రికల్ రిలీజ్ చేయడం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా మార్చి 14న విడుదైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తూ విమర్శకులని విస్మయానికి గురి చేస్తోంది. ం పది కోట్లలోపు బడ్జెట్‌తో కొత్త దర్శకుడు రామ్ జగదీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటి వరకు రూ.50 కోట్లకు పైనే రాబట్టింది. ఓవర్సీస్‌లోనూ సత్తాచాటుతూ వన్ మిలియన్‌మార్కుని దాటేసి అక్కడ కూడా దుమ్ముదులిపేస్తోంది. ఇక ఇదే తరహాలో మరో చిన్న సినిమా కూడా బాక్సాఫీస్‌ని రఫ్ఫాడించేస్తోంది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ నటించిన మూవీ 'మ్యాడ్ స్క్వేర్'. మ్యాడ్ మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల




ముందుకొచ్చింది. లాజిక్‌లతో సంబంధంలేకుండా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. లడ్డుగాని పెళ్లి నేపథ్యంలో సాగే వినోదాత్మక కథగా ఆద్యంత యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా దర్శకుడు కళ్యాణ్ శంకర్ రూపొందించారు. రిలీజ్ రోజు మిక్స్ టాక్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ తొలి రోజు వసూళ్లతో ఆశ్చర్యపరిచింది. ఇప్పటి వరకు ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా 60 కోట్లకు పైనే రాబట్టడం విశేషం. ఇలా చిన్న సినిమాలుగా విడుదలై వరల్డ్ వైడ్‌గా ఈ రెండు సినిమాలు కాసుల వర్షం కురిపిస్తుండటంతో చిన్న సినిమాల నిర్మాతలు మరింత జోష్‌తో మరిన్ని చిన్న చిత్రాలని నిర్మించడానికి ముందుకొస్తుండటం విశేషం.

# వారి కంటే రజనీకాంత్ చాలా బెటర్!



కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ సింప్లిసిటీ గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే. సూపర్ స్టార్‌గా వరుస సినిమాలు చేస్తూ ఉండే రజనీకాంత్ రియల్ లైఫ్ లో చాలా సింపుల్‌గా ఉంటారు. ఆయన ఎక్కడకు వెళ్ళినా హంగామా లేకుండానే వెళ్తారు. ముఖ్యంగా రజనీకాంత్ సినిమాలో తప్ప ఎప్పుడూ బయటకు వెళ్లినప్పుడు విగ్ ను పెట్టుకుని కనిపించలేదు. అంతే కాకుండా ఆయన కెమెరా ముందు మాత్రమే మేకప్‌తో కనిపిస్తారు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా మేకప్‌తో కనిపించరు. ఏ కార్యక్రమంలో కనిపించినా ఆయన బట్ట తలతోనే మనం చూస్తూ ఉంటాం. అంతే కాకుండా ఆయన్ను ఎక్కువగా మేకప్ లేకుండానే చూస్తూ ఉంటాం మ్యాడ్ బాయ్ తో నిహారిక న్యూ కాంబో రజనీకాంత్ సింప్లిసిటీ గురించి బాలీవుడ్ స్టార్ నటుడు ముఖేష్ ఖన్నా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ స్టార్స్‌తో పోల్చుతూ ఆయన రజనీకాంత్ గురించి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఒకప్పుడు బుల్లి తెరపై, ఆ తర్వాత వెండి తెరపై తనదైన సత్తా చాటిన ముఖేష్ ఖన్నా శక్తిమాన్ గా దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్నాడు. ఒకప్పుడు శక్తిమాన్ అంటూ పిలిపించుకున్న ముఖేష్ ఖన్నా మధ్యలో కొన్నాళు కనిపించకుండా పోయారు. కానీ ఈ మధ్య ఈయన తెగ వార్తల్లో నిలుస్తున్నారు. ఈమధ్య కాలంలో బాలీవుడ్‌లో వచ్చిన మార్పులపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ముఖేష్ ఖన్నా మాట్లాడుతూ... బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్స్ ఉన్నప్పటికీ వారందరి కన్నా రజనీకాంత్ చాలా బెటర్. ఇతర స్టార్స్ మాదిరిగా కాకుండా రజనీకాంత్ ఎప్పుడూ తన అభిమానులతో సన్నిహితంగా ఉంటారు. అంతే కాకుండా అభిమానులతో చాలా స్వచ్ఛంగా ఆయన ఉంటారు. ఎప్పుడూ మేకప్, విగ్ లేకుండానే కార్యక్రమాల్లో పాల్గొంటారు. తన స్టార్‌డంను పట్టించుకోకుండా బయటి ప్రపంచంలో ఉంటారు. ఆయన గొప్ప వ్యక్తి అంటూ ముఖేష్ ఖన్నా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దేశ వ్యాప్తంగా రజనీకాంత్‌కి అభిమానులు ఉంటారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ అవుతున్నాయి. రజనీకాంత్ సినిమాల విషయానికి వస్తే కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో జైలర్ సినిమాతో ఇండస్ట్రీ హిట్ కొట్టడంతో మళ్లీ పుంజుకున్నారు. రికార్డ్ బ్రేకింగ్ వసూళ్లు సాధిస్తున్న రజనీకాంత్ ఈ ఏడాదిలో కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్స్ జరుపుకుంటోంది. సమ్మర్ చివర్లో ఈ సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయని టాక్. చిత్ర యూనిట్ సభ్యులు త్వరలో సినిమా విడుదల తేదీపై అధికారికంగా ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవలే నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో 'జైలర్ 2' సినిమాను మొదలు పెట్టాడు. వచ్చే ఏడాదిలో జైలర్ 2 తో రజనీకాంత్ రాబోతున్నారు. ఇవి కాకుండా మరికొన్ని సినిమాలు సైతం రజనీకాంత్ చేయబోతున్నారు. కొన్ని చర్చల దశలో ఉన్నాయి. త్వరలో వాటి ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# ప్రభాస్ తో మళ్లీ బాలీవుడ్ బ్యూటీ..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఓవైపు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ ను.. మరోవైపు హను రాఘవపూడి డైరెక్షన్ లో పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంప్లీట్ చేస్తున్నారు. త్వరలోనే ఆ రెండు సినిమాలతో థియేటర్లలో సందడి చేయనున్నారు మన డార్లింగ్. అయితే హను రాఘవపూడి మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరుస షెడ్యూళ్లతో మేకర్స్ చిత్రీకరణను త్వరగా పూర్తి చేసే యోచనలో ఉన్నారు. ఇప్పటికే ఆ సినిమాలో హీరోయిన్ గా కొత్త అందం ఇమాన్వీని ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. ఇన్ స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ అయిన ఆమె.. ప్రభాస్ మూవీతో ఎంట్రీ ఇస్తోంది.అనిల్ ఇప్పుడు ఆ మూవీలో మరో హీరోయిన్ గా బాలీవుడ్ బ్యూటీని ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. రీసెంట్ గా దిశా పటానీని మేకర్స్ సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. అదే సమయంలో ఆమెను ఇప్పటికే ఫిక్స్ చేశారని మరికొందరు కామెంట్లు పెడుతున్నారు. అయితే దీనిపై మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది. అదే సమయంలో దిశా పటానీ ఓకే చెబితే.. ఆమె మరోసారి ప్రభాస్ తో జత కట్టినట్లు అవుద్దన్న విషయం తెలిసిందే. ఇప్పటికే కల్కి మూవీలో ప్రభాస్, దిశా పటానీ స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇప్పుడు హను రాఘవపూడి మూవీలో మళ్లీ జోడీగా నటించనున్నట్లు సమాచారం. ఆ సినిమా తర్వాత కల్కి 2898 ఏడీ సీక్వెల్ లో కూడా ప్రభాస్, దిశా పటానీ జోడీగా సందడి చేయనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అందుకు దిశా ఓకే చెప్పేసిందని టాక్ వినిపిస్తోంది. త్వరలో స్టార్ట్ కానున్న షూటింగ్ లో కూడా పాల్గొనుందని తెలుస్తోంది. అలా టాలీవుడ్ లో అమ్మడు బిజీ కానుందన్నమాట. దిశా విషయానికొస్తే.. మోడలింగ్ ద్వారా సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని లైమ్ లైట్ లోకి వచ్చింది. ఆ తర్వాత మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ లోఫర్ సినిమాతో టాలీవుడ్ హీరోయిన్ గా పరిచయమైంది. కానీ ఈ సినిమా ఫ్లాప్ కావడంతో బాలీవుడ్ కు షిఫ్ట్ అయిన బ్యూటీ.. కల్కి మూవీతో మళ్లీ అడుగు పెట్టింది. ఇప్పుడు ఇక్కడ మంచి అవకాశాలు అందుకుంటోంది!



# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



నంద్యాల(విజయ సారథి): పాండురంగాపురం, మజీర గ్రామం బాబూజీ నగర్. మార్చి 17వ తారీకు దళితులపై దాడి చేస్తూ అసభ్యకరంగా దూషిస్తూ రక్త గాయాలు చేసిన సంఘటనపై కేసు నమోదు అయింది,ఏప్రిల్ 2న బాధితులు,కుటుంబ సభ్యులు, అడిషనల్ ఎస్పీ ,మండల రెవెన్యూ మెజిస్ట్రేట్లకు, ఆంధ్రప్రదేశ్ దళిత సమాఖ్య, జిల్లా, మండల కమిటీ ,అధ్యక్షులు పి. కృష్ణ ,ప్రేమ్ కుమార్ బాధితులకు రక్షణ కల్పించాలని, సంఘటన స్థలాన్ని సందర్శించి , నిందితులను వెంటనే రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు

# కిర్లంపూడిలో శాంతి ర్యాలీ నిర్వహించిన క్రైస్తవ సంఘాలు

**ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు.**




కాకినాడ(విజయ సారథి): ప్రముఖ సువార్తికులు, క్రీస్తు ప్రేమ ప్రబోధకులు, బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాప సూచకంగా కిర్లంపూడి ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన శాంతి ర్యాలీలో ప్రతీకారం వద్దు ప్రేమ తత్వమే ముద్దు అంటూ నినాదాలు చేయడమే కాకుండా, క్రైస్తవ ప్రార్థనలు, పాటలతో ర్యాలీ మారు మ్రోగింది. స్థానిక ఏనుగు వీధి సెంటర్ లో మానవహారం నిర్మించి, మోకాళ్ళపై ప్రార్థనలు నిర్వహించారు. ప్రతీకారం వద్దు ప్రేమతత్వమే ముద్దు అంటూ అని ప్రవీణ్ కుటుంబానికి దైర్యం కోసం, సమాజానికి రక్షణ కోసం శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహుకులు తెలిపారు.పలు సంఘాల దైవజనులు మాట్లాడుతూ బ్రదర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటని, ఆయన అనుమానస్పద మృతి పై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపించి నిజా నిజాలు నిగ్గు తేల్చి సమాజానికి అందించడమే కాకుండా, క్రైస్తవ సమాజానికి న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడిలోని పలు సంఘాల దైవ జనులు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.ఖ

# ఆంధ్రలో తొలి బర్డ్ఫ్లూ మరణం

**వ్యాధి సోకి చిన్నారి మృతి**

పల్నాడు,ఏప్రిల్2: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొలి బర్డ్ ఫ్లూ మరణం సంభవించింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకి చెందిన రెండేళ్ల చిన్నారి బర్డ్ ఫ్లూ వైరస్ తో మృతి చెందింది. పచ్చి కోడి మాంసం తినడం వల్ల బర్డ్ ఫ్లూ సోకి మరణించిందని ఎయిమ్స్ వైద్యులు ధృవీకరించారు. గత నెల 4వ తేదీన జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులతో మంగళగిరి ఎయిమ్స్‌లో చిన్నారిని జాయిన్ చేశారు. చిన్నారి మృతి చెందినట్లు డాక్టర్లు ప్రకటించారు. అయితే, చికిత్స అందించే సమయంలో చిన్నారి గొంతు, ముక్కు నుంచి స్వాబ్ శాంపిల్స్ సేకరించి పరీక్షలకు పంపించారు. నివేదిక అనుమానంగా రావడంతో పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ కు శాంపిల్స్ పంపారు వైద్యులు. అయితే, చిన్నారికి హెచ్5 ఎన్1 వైరస్ గా నిర్ధారణ అయింది. బర్డ్ ఫ్లూ మృతిగా తేలడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. బర్డ్ ఫ్లూ తో మృతి చెందిన చిన్నారి కుటుంబ సభ్యుల నుంచి శ్వాబ్ శాంపిల్స్ డాక్టర్లు సేకరించారు. ముందు జాగ్రత్తగా మరిన్ని వైద్య పరీక్షల కోసం శాంపిల్స్ తీసుకున్నారు. శ్వాబ్ శాంపిల్స్ ను ఎయిమ్స్, పూణే వైరాలజీ ల్యాబ్ కు అధికారులు పంపనున్నారు. చుట్టుపక్కల ఎవరూ జ్వరంతో బాధపడడం లేదని గుర్తించారు. చిన్నారి కుటు-ంబం నివాసం ఉండే ఇంటికి కిలోమీటరు దూరంలో మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు- వైద్యాధికారులు గుర్తించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మార్చ్ 4న పాపకి జ్వరం రావడంతో నరసరావుపేట ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించాం.. పరిస్థితి విషమంగా ఉండటంతో మంగళగిరి ఎయిమ్స్ లో జాయిన్ చేశారు.. 10 రోజుల చికిత్స తర్వాత పాప చనిపోవడం జరిగింది.. వైద్యులకు అనుమానం వచ్చి పూణే ల్యాబ్ కి రక్త నమూనాలు పంపించారు. నిన్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇంటికి వచ్చి మీ పాప బర్డ్ ఫ్లూ వ్యాధితో చనిపోయింది అని చిన్నారి పెద్దనాన్న చెప్పారు.

# ప్రజాలు,రైతులు సమస్యలు పరిష్కరించాలని కోరితే అక్రమ కేసులా?

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం నియోజకవర్గం కోసిగి మండలం, బుదవారం మండల కేంద్రమైన కోసిగి లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, డిహెచ్పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఓంకర్ స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ ఏఐటీయూసీ మండల నాయకులు పరశురాం మాట్లాడుతూ రైతులు,కార్మికులు,ప్రజాలు ప్రతిరోజు వారి సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉన్న ఏ ఒక్క అధికారి కూడా మా సమస్యలకు పరిష్కారనీ చూపడం లేదని ప్రజా సమస్య వేదికలో అర్జిలను ఎమ్మార్వో కార్యాలయం లో ఇచ్చి కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోతున్నామని ప్రజలు వారి సమస్యలు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ కు విన్నవించడంతో అక్కడే ఉన్నటువంటి బాధితులను అలాగే సిపిఐ నాయకులతో కలసి 29-03-25 తేది ఉదయం ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తాసిల్దార్ గీత ప్రియదర్శిని ని ఎందుకు మేడనీ రైతులు,కార్మికులు,ప్రజాలు సమస్యలు పరిష్కరించడం లేదని వారు ఏ పాపం చేశారని ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటున్నారని అడిగారు అలాగే మీరు ఎందుకు సమయానికి రావడం లేదని మీరు సమయానికి వస్తే ఎలాంటి సమస్యలు ఉండవు కదా అని ప్రశ్నించారు,,





నన్నే నిలదీసి ప్రశ్నిస్తారా, మీకు ఎంత ధైర్యం అంటూ సిపిఐ నాయకులను ఆఫీసు నుండి బయటకు వెళ్ళమని దుర్భాషలాడుతూ తన ఇబ్బందితో బాధితులను మహిళలని చూడకుండా బయటకు నెట్టి వేసింది అన్నారు మేడం మీరు చేస్తున్నది సరైన సమాజం కాదని ఈ విషయంపై సబ్ కలెక్టర్ దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో నాకే ఎదురు చెప్తారా అని పోలీస్ స్టేషన్ వెళ్లి సిపిఐ నాయకులు పై కేసు నమోదు చేయించిందని తెలిపారు,ఇలాంటి దురుసు ప్రవర్తనా కలిగిన ఇంచార్జి తహశీల్దార్ ప్రియదర్శిని ప్రజలకు ఏ న్యాయం చేస్తారని, మండిపడ్డారు సబ్ కలెక్టర్, గాని జిల్లా కలెక్టర్, స్పందించి సిపిఐ నాయకులు మీద పెట్టిన అక్రమ కేసును ఎత్తివేసి రైతులకు,ప్రజలకు,కార్మికులకు, న్యాయం జరిగేలా తాసిల్దార్ పై చర్యలు చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతూ సంఘం నాయకులు అల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన కార్య వర్గ ఎంపిక కోసం జిల్లా కళింగ కోమటి సంఘం కసరత్తు

**ప్రస్తుత అధ్యక్షుడు తంగుడు జోగారావ్ రాజీనామా**

టెక్కలి : శ్రీకాకుళం జిల్లా కళింగ కోమటి సంఘం అధ్యక్షుడుగా రాజీనామా చేస్తున్నట్లు తంగుడు జోగారావు ఓ ప్రకటనలో తెలియజేసారు... ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం జిల్లా కళింగ కోమటి సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు...ప్రస్తుత రాజకీయ పరిస్థితులకు అనుకూలంగా జిల్లా కళింగ కోమటి సంఘం బలపరుచ్చట కొరకై రాష్ట్ర కళింగ కోమటి సంఘ అధ్యక్షులు బోయిన గోవిందరాజులు ఆదేశాల మేరకు జిల్లా కళింగ కోమటి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా తన పదవీ బాధ్యతల నుండి తప్పుకుని నూతన కార్యవర్గం ఏర్పరచుట కొరకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు...గత కొంతకాలంగా జిల్లా కళింగ కోమట్ల కుటుంబ సభ్యుల అందరి ఆదరాభిమానములతో మాజీ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు, రాష్ట్ర కళింగ కోమటి సంక్షేమ సంఘం మాజి అధ్యక్షులు పట్నాల శ్రీనివాసరావు వారి సూచనలు , సలహాలు మేరకు రాష్ట్ర సంఘం , కుల కార్పొరేషన్ యొక్క ప్రోటోకాల్ ను పాటిస్తూ, కుల సంఘములో ఉన్న ప్రధమ పౌరులకు గౌరవిస్తూ అనేక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం జరిగిందని నేను చాలా సంతృప్తి పొందానని అన్నారు...అధ్యక్ష పదవి చేపట్టిన నుంచి రాజకీయాలకతీతంగా కులం అభివృద్ధి కోసం , కులం సమస్యల కోసం కృషి చేశానని అన్నారు... ఈ నెల ఏప్రిల్ 20వ తేది ఆదివారం ఉదయం 11:00 గంటలకు శ్రీకాకుళం పట్టణం కళింగ కోమటి కళ్యాణ మండపంలో జిల్లా సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి అదే రోజున కొత్తగా శ్రీకాకుళం జిల్లా కళింగ కోమటి సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనుట ఏకభిప్రాయంతో జరిగేలా నిర్ణయిస్తున్నట్లు తెలిపారు...×ఈ సర్వ సభ్య సమావేశానికి జిల్లాలో అన్ని ప్రాంతీయ సంఘ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులందరకి ఇదే ఆహ్వానం తెలియజేస్తున్నానని సమావేశం అనంతరం బోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటనలో తెలియజేసారు...



# ప్రజాసేవకు అంకితమైన గుంటు పల్లి కుటుంభం,టీడీపీ ఆవిర్భావం నుంచి,టీడీపీ విజయానికి కృషి చేస్తున్న కుటుంబం

**తండ్రి కోరిక నెరవేర్చిన హరిబాబు.**

**టీడీపీలో కష్టానికి ప్రతిఫలం లభిస్తుంది.**

**ఎం. ఎం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.**

**సేవకు ప్రతిఫలం,నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా గుంటుపల్లి హరిబాబు**

**మంత్రి నారాలోకేశ్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు.**

నంద్యాల జిల్లా న్యూస్‌తెలుగు వార్తతేదీ:02-04-2025, తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే పదవులు వస్తాయి అనేందుకు ఉదాహరణ గుంటుపల్లి కుటుంబం.ఆ కుటుంబం లోని అందరూ ప్రజాసేవకు అంకితం అయ్యారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భయం నుంచి ఆ కుటుంబం టీడీపీ విజయానికి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.వివాదాలకు దూరంగా ఉంటూ,అందరితో కలుపుగోలు తనంతో ఉంటూ ప్రజలకు,రైతులకు,కార్యకర్తలకు తోచిన సహాయం చేస్తూ అందరితో సెహబాష్ అనిపించుకున్నారు.తెలుగుదేశం పార్టీలో 40 ఏళ్లుగా ఉంటూ ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా ఆదరక,బెదరక పార్టీని నమ్ముకున్నారు.ఒకరు కాదు ముగ్గురు ఆ ఇంత పేరిణి నమ్ముకోవడంతో పదవులు దరిచేరాయి.పదవులు వచ్చినా రాకపోయినా పార్టీ విజయానికి కృషిచేస్తూ,ప్రజా సేవకు అంకితం కావడం,అంకిత భావాన్ని దృష్టిలో పెట్టుకొని నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి నీ గుంటువల్లి హరిబాబు కు వరించింది.2024 ఎన్నికల్లో ఎం.ఏం.డి.ఫరూక్ విజయంలో ప్రధాన పాత్ర పోషించారు.తండ్రి వెంకటేశ్వర్లు కోరికను హరి బాబు తీర్చారు.వివరాల్లోకి వెళితే సినీనటుడు నందమూరి తారక రామారావు పేద ప్రజల సమస్యలు చూసి చలించి తెలుగుదేశం పార్టీని స్థాపించారు.ఎన్నికల్లో భారీ విజయం సాధించారు.ఎన్టీఆర్ పాలనలో ప్రజలకోసం పాటు పడడంతో ఎందరో వివిధ పార్టీలకు చెందిన వీరాభిమానులు టీడీపీ లో చేరారు.చిన్న తనం నుంచి ప్రజా సేవ చేస్తున్న గుంటుపల్లి వెంకటేశ్వర్లు టీడీపీ లో చేరారు.నాటి నుంచి పార్టీ విజయానికి తన వంతు సహకారం అందించారు.గతంలో కర్నూల్ జిల్లాలో చురుకుగా పనిచేయడంతో జిల్లా కార్యదర్శిగా పనిచేశారు.పార్టీ కోసం కష్టపడడంతో నంద్యాల మండలం చాబోలు సహకార సంఘం ఉపా దక్ష్యులుగా 1994 లో పనిచేశారు.అక్కడినుంచి 1995 లో రైతు నగర్ ఎంపీటీసీ మెంబర్ గా,మండల విప్,కర్నూల్ జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులుగా మంచి గుర్తింపు తెచ్చుకొని ప్రజా సమస్యలను పరిస్కరించడంతో అందరి దృష్టిలో పడ్డారు.2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఆయనను కాంగ్రెస్ పార్టీలో చేరాలని సాదరంగా ఆహ్వానించినా టీడీపీ తప్ప ఏ పార్టీలో చేరను అని ఖరా ఖండిగా చెప్పారు.2006 లో రైతునగర్ గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు.అనంతరం నంద్యాల మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా,కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం ఉపాదక్ష్యులుగా పనిచేశారు.గుంటుపల్లి వెంకటేశ్వర్లు సతీమణి కోటేశ్వరమ్మ 1980 నుంచి 1987 వరకు నంద్యాల మండల సమితి కో అప్షన్ మెంబర్ గా పని చేశారు.హరిబాబు ఊహ తెలిసినప్పటి నుంచి తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ,పార్టీకి ,ప్రజలకు సేవలు చేయడం ఆయన మనసులో అప్పటినుంచి టీడీపీ వీరాభిమాని అయ్యారు.తల్లిదండ్రులకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా ఉంటూ అందరితో కలుపుకొని పోయి వివాదాలకు దూరంగా ఉండేవారు.పదవులు వచ్చినా రాకపోయినా టీడీపీ నాయకుల విజయానికి కృషి చేసేవారు.గుంటుపల్లి హరిబాబు కు 2020 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా పదవి లభించింది.రైతు కుటుంబంలో పుట్టడంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యలు వివరించారు.రైతుసమస్యలపై అవగాహన ఉండటాన్ని పార్టీ మరో సారి గుర్తించి 2023 లో తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ఉపాదక్ష పదవి ఇచ్చారు.ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రబాబు నాయుడు 2023-2024 సంవత్సరం ఎన్నికల్లో భాగంగా పలు నియోజకవర్గాల్లో పరిశీలకులుగా నియమించారు. పార్టీ అధ్యక్షుడు నిర్ణయం మేరకు కొత్త ప్రదేశాలు అయినప్పటికీ గ్రౌండ్ లెవల్లో రిపోర్ట్ ను అధిష్టానంకు పంపించడం శాయశక్తులా సఫలీకృతులు అయ్యారు.టీడీపీ శ్రేణులు పడిన కష్టానికి కూటమి ప్రభుత్వం విజయం సాధించింది.పార్టీకి కృషి చేసిన వారికి సముచిత స్థానాలు కల్పించడంలో కొంత జాప్యం జరిగినా టీడీపీ నీ నమ్ముకున్న గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ గా అధిష్టానం ప్రకటించింది.గత ఎన్నికల్లో నంద్యాల టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.ఎం.డి.ఫరూక్ విజయంలో హరిబాబు ఒకరు.ప్రస్తుతం మార్కాపురం నియోజకవర్గం పరిశీలకుడిగా ఉన్నారు.నంద్యాల జిల్లాల్లో ఇతర పార్టీల్లో చేరకుండా తెలుగుదేశం పార్టీని నమ్ముకుని పదవులు పొందిన వారిలో ప్రథమ స్థానంలో ఎం.ఎం.డి.ఫరూక్ కుటుంభం తర్వాత గుంటుపల్లి కుటుంబం రెండవస్థానంలో ఉండటం విశేషం.ఎన్నికల ముందు నాలుగు నెలలు పార్టీ ఆదేశాల మేరకు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో ఎండను

# ఉపాధి హామీ పథకం ఏపీవో గా గౌరీ బాయ్

ఏప్రిల్ 02:రుద్రవరం మండల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మండల ఏపీఓ గా గౌరీ భాయ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రతాప్ బనగానపల్లె మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జూపాడు బంగ్లా మండలం నుంచి ఏపీఓ గౌరీ బాయ్ రుద్రవరం మండలానికి ఉపాధి హామీ పథకం ఉన్నత అధికారులు బదిలీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగే సిరివెళ్ల మండలం నుంచి బదిలీపై రుద్రవరం మండలానికి నియమించడంతో కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.కె హసీనా బాధ్యతలు స్వీకరించారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఘన మద్దిలేటి, శ్రీకాంత్ రెడ్డి, నరసింహులు, నరసింహారెడ్డి వీరు బదిలీపై రుద్రవరం మండలానికి నియమించడంతో వారు బాధ్యతలు చేపట్టారు.



## ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ

.నందికొట్కూరు:నందికొట్కూరు పట్టణంలోని రబ్బాని కాంప్లెక్స్ నందు అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేసిన నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ గారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎండా నాక వాననక న్యూస్ కవరేజ్ నిమిత్తం ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా జర్నలిస్ట్ లు వెళుంటారని,ఈ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన జర్నలిస్టులు వడదెబ్బ తగలకుండా ఉండాలనే ఆలోచనతో ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేయడం చాలా శుభ పరిణామామని, ఆయన అన్నారు.అనంతరం ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు బి.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరముల నుండి,వేసవి కాలంలో జర్నలిస్టులకు వడదెబ్బ తగులకుండా ఉండాలని ఆలోచనతో జర్నలిస్టులకు టోపీలు పంపిణీ చేయడం జరుగుతుందని,అందులో భాగంగానే నేడు నందికొట్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ అన్న చేతుల మీదుగా పంపిణీ చేయడం సంతోషకరమని, సహకరించిన వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సుబ్రహ్మణ్యం జయరాజు,నాగన్న, స్వాములు,శేషన్న, జంబులయ్య,స్వామన్న, రహంతుల్లా,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు..!



లెక్కచేయకుండా ఉదయం నుంచి రాత్రి వరకు పలువురిని కలుస్తూ ఖర్చుకు వెనకాడకుండా ఫరూక్ విజయానికి కృషిచేశారు.వివాదాలకు దూరంగా ఉండడం అందరి నీ కలుపుకుంటూ చేదోడు,వాదోడుగా ఉండేవారు.నిరంతరం పార్టీకోసం సేవలందించిన గుంటుపల్లి హరిబాబు కు నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి లభించింది.ఈ సందర్భంగా కె.ఎస్.కె.న్యూస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకున్న వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూక్,నారా లోకేష్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,ప్రజలకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.రైతునగర్ లో సంబరాలు మొదలయ్యాయి.కార్యకర్తలు టపాసులు పేల్చి,మిఠాయిలు పంచిపెట్టారు.

## కంచె గచ్చిబౌలి భూముల్లో రేపటి దాకా ఎలాంటి పనులు చేయొద్దు.. రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 2 కంచె గచ్చిబౌలి భూముల్లో గురువారం వరకు ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వం గతేడాది జీవో 54 తీసుకువచ్చిందని.. దాని ద్వారా 400 ఎకరాలను టీజీఐఐసీకి అప్పగించారని తెలిపారు. చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారని.. అటవీ ప్రాంతాన్ని కొట్టేయాలంటే నిపుణుల కమిటీ వేయాల్సిందేనన్నారు.

# ఉమామహేశ్వరస్వామి దర్శించుకున్న

## రాష్ట్ర రోడ్డు భవనాలు, శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె(విజయ సారథి): బనగానపల్లె మండలం లోప్రముఖ శైవ క్షేత్రం యాగంటిలో శ్రీ పార్వతీ సమేత ఉమామహేశ్వరస్వామి దర్శించుకున్న రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం మంత్రికి స్వాగతం పలికిన ఆలయ ఈవో, పురోహితులు..ఆలయ గర్భాలయంలో మంత్రి ఆధ్వర్యంలో సొంత నిధులు రూ. 4 లక్షలతో 2 ఏసీ ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసిన మంత్రి.మరో రూ. 11 లక్షల సొంత నిధులతో ఆలయంలో మరమత్తు పనులు చేపడుతున్నట్లు తెలియజేసిన మంత్రి.మొత్తంగా రూ. 15 లక్షలతో ఆలయంలో 2 ఏసీలు – ఆలయంలో మరమ్మతులు చేయడానికి ప్రణాళికలు రచించాలని అధికారులు ఆదేశించిన మంత్రి..ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం వాహనాల పార్కింగ్ కు కావలసిన స్థలాన్ని పరిశీలించవలసిందిగా అధికారుల ఆదేశించిన మంత్రి.లడ్డూ తయారీ భవనంకు ప్రణాళికల రూపొందించాలని అధికారులకు సూచించిన మంత్రి.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు మొత్తం పరిశీలించి.సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి.మంత్రి పర్యటన లో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు

# రైతులు, రైతు సంబరాలకు ఆహ్వానం మేరకు మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు

## పారిశ్రామికవేత్త బీసీ రామనాథ్ రెడ్డి



బనగానపల్లె(విజయ సారథి):బనగానపల్లె మండలం లోటంగుటూరు పెద్దమ్మ తల్లి 16వ రోజు పండగ సందర్భంగా పెద్దమ్మ కమిటీ మరియు గ్రామ రైతులు, రైతు సంబరాలకు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు రోడ్ల భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడులు శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు పారిశ్రామికవేత్త బీసీ రామనాథ్ రెడ్డి టంగుటూరు పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి తదనంతరం అఖిల భారత ఒంగోలు జాతి వృషభ రాజములను ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కర్నూలు – విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

## పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన టిజి భరత్



ఢిల్లీ/కర్నూలు(విజయ సారథి):కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు – విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు – విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

# ప్రార్థనా మందిరాలలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు శ్రీకారం : బిసి రాజారెడ్డి




బనగానపల్లె(విజయ సారథి):తన తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటకు నిర్ణయంబనగానపల్లె(విజయ సారథి):బనగానపల్లె పట్టణంలోని మసీదులు, ఆలయాలు, చర్చిలకు రూ.60 లక్షల నుంచి రూ.65 లక్షల రూపాయల విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణబనగానపల్లె పట్టణంలోని ఆయా ప్రార్థనా మందిరాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు బనగానపల్లి పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణంలో 48 పెద్ద, మధ్య , చిన్న ప్రార్థన మందిరాలు ఉన్నాయని, ఆయా ప్రార్థన మందిరాలకు సంబంధించి కొంతమంది పెద్దలు తనను సంప్రదించి తాగునీటికి ఇబ్బంది ఉందని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బిసి గుర్రెడ్డి , బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని ఆయా మసీదులు, ఆలయాలు, చర్చిలలో రూ.60 లక్షల నుంచి రూ.65 లక్షల రూపాయల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఆయా ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పెద్దలు తనను సంప్రదిస్తే వాటిని పరిశీలించి అవసరమైన వారందరికీ వరుస క్రమంలో కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బనగానపల్లె పట్టణంలోని అన్ని ప్రధాన మసీదులు, దేవాలయాలకు, చర్చిలకు మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. 1500 లీటర్ల కెపాసిటీ తో గల ప్రీమియం క్వాలిటీ వాటర్ ప్లాంట్ తో పాటు 80 లీటర్ల కెపాసిటీ గల బ్లూ స్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న ప్రార్థన మందిరాలకు 500 లీటర్ల కెపాసిటీ గల మినరల్ వాటర్ ప్లాంట్ మాత్రమే ఏర్పాటు చేస్తామని తెలిపారు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు రేకుల షెడ్డు గాని , ఆర్ సి సి స్లాబ్ రూమ్ గాని ప్రార్థనా మందిరాల వారే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాంట్ లోపల లోపల 10 ఇంటు 10 అడుగులు ఉండాలన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ వరకు నీటి సౌకర్యం వారే కల్పించుకోవాలన్నారు. షెడ్డు లోపల వైరింగ్, పైపుల ఫిట్టింగ్ తాము చేసి ఇస్తామన్నారు. ప్లాంట్ పై పూర్తి సర్వహక్కులు ప్రార్థన మందిరాల వారికే కలిగి ఉంటాయన్నారు. ప్లాంట్ నిర్వహణ ఇతరత్రా బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిసి కాలనీ మాసుమ్ భాషా ఖాద్రీ మసీదు పేష్ మామ్ ఇస్మాయిల్ మియా , మదర్ థెరిస్సా చర్చి ఫాదర్ బాబురాజ్ , ఆంజనేయ స్వామి దేవస్థానం పూజారి పి.ఆనంద ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.

# రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన టి.జి భరత్

## ప్రాజెక్టుల పురోగతిపై చర్చించిన మంత్రి

ఢిల్లీ/కర్నూలు(విజయ సారథి):ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు.



ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు.ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని టి.జి భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

# 340సి జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తాం


## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

పాములపాడు/నంద్యాల(విజయ సారథి):ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న 340–సి జాతీయ రహదారుల నిర్మాణంలో తలెత్తిన భూ సేకరణ, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలం రుద్రవరం, జూటూరు గ్రామాల మీదుగా వెళ్లే 340సి జాతీయ రహదారుల పనులలో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లతో కలిసి రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు అడ్డంకిగా ఉన్న స్ట్రక్చర్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.×ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు నుండి ఆత్మకూరు 340–సి జాతీయ రహదారి నిర్మాణ పనులు వచ్చిన అడ్డంకులను తొలగించి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామ సమీపంలో రహదారి నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న 600 మీటర్ల పరిధిలో వున్న నిర్మాణాలు, ఇతర భూ సేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల పనులు పూర్తయితే ప్రధానంగా ప్రయాణికులకు, ఎగుమతి దిగుమతులకు సంబంధించి మార్కెటింగ్ రవాణా ఏర్పడి జిల్లా అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. రెండవ విడతలో ప్రారంభమయ్యే ఆత్మకూరు నుండి దోర్నాల వరకు చేపట్టే రహదారి పనులకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించి సంబంధిత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు.



ప్రతిపాదనలు మంజూరు అయ్యేలోగా మొదటి విడత జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు భూ యజమానులు సహకరించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు

# జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ గా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బాధ్యతల స్వీకరణ



అనంతపురం(విజయ సారథి):అనంతపురం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ గా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ బాధ్యతలను స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించడానికి జిల్లాల జాయింట్ కలెక్టర్లను పర్సన్–ఇన్‌చార్జ్‌లుగా నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా బుధవారం జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్ గా జాయింట్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ ని గ్రంథాలయం సంస్థ సెక్రెటరీ రమ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రీసర్వేకి సంబంధించి పనులను మొబైల్ యాప్ లో సంబంధిత అధికారులు అప్లోడ్ చేయాలి

## ఫ్రీ హోల్డ్ రెండవ విడత రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



అనంతపురం(విజయ సారథి):విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి బుధవారం రెవెన్యూ సదస్సుల పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వేకి సంబంధించి మొబైల్ యాప్ ను ఆర్ఎస్ డీటీలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, లాగిన్ అయి ఈ సర్వే కి సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసేవిధంగా చూడాలని, తద్వారా ఈ సర్వే చేపడుతున్న పనులను, వాటి స్థితిగతులను తెలుసుకొనుటకు సులభతరంగా ఉంటుందన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫ్రీ హోల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేయాలన్నారు. రెండో విడత రీసర్వేకు సంబంధించి గ్రామసభల ద్వారా ఎంపిక చేసి పూర్తిగా మండలానికి రెండు గ్రామాలను ఎంపిక చేసిన వెంటనే రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు.అలాగే భూముల రీసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు ఆయా తహసీల్దార్, విఆర్ఓలు భాద్యత నిర్వహించాలన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరిగా చేయాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశం తరువాత జిల్లాలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ విధంగా పరిష్కరించాలని ఒక వర్క్ షాప్ ను క్షేత్రస్థాయిలో నిర్వహించి వారి వద్దనుండి వచ్చిన సలహాలు సూచనలను తీసుకొని వాటిని పరిష్కరించేందుకు సిసిఎల్ఏ గారికి పంపడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.అలాగే జిల్లాలోని ముగ్గురు బెస్ట్ తాసిల్దార్లు, డీటీలు, ఆర్ ఐలు, వీఆర్వోలను గుర్తించి వారితో సమావేశాలను ఏర్పాటు వారికి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వారికి ఈ పనులను అప్పగించే విధంగా చూడాలని డిఆర్ఓను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ,మలోల, సర్వే ఏడి రూప్ల నాయక్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com